జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 14 జనవరి 2026 పేజీలు : 14




2 లో..



పెండింగ్ వివరాలన్నింటిని వెంటనే సమర్పించాలి

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

# నిర్మాణ పనుల తనిఖీ

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పగించాలి**

**పాఠశాల నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలి**

**భవనానికి బీటలు రావడం, నాణ్యత లోపించడం వంటివి ఉండకూడదని, ఒకవేళ అలాంటివి జరిగితే కఠిన చర్యలు...జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



నల్గొండ జనవరి 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి): వచ్చే విద్యా సంవత్సరం నాటికి నల్గొండ ఎస్ఎల్ బీసీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల అకడమిక్ బ్లాక్, తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఎస్ఎల్ బి సి వద్ద ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులు నిరంతరం కొనసాగించాలని, ఒక్క రోజు కూడా పనులు .

..మిగతా 2లో

4 లో..



## చిట్యాల అమ్మవారి ఆలయం వద్ద సంక్రాంతి సంబరాలు



## ఘనంగా ముగిసిన క్రికెట్ సంబరాలు

**విజేతగా నిలిచిన పి.వి.ఆర్ జట్టు**

**వడ్డెర రాజుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా సంబరాలు**

2

**విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే**

**క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని ఐకమత్యాన్నికి నిదర్శనం**

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**

## క్రీడాకారునికి ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం



మునగాల జనవరి 13 (ప్రజా జ్యోతి):-- ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ,ఎస్ పి అర్ టీ యూ యూనివర్సిటీ నుండి క్రికెట్ కు సెలెక్ట్ అయినా మునగాల గ్రామానికి చెందిన జక్కుల వినోద్ తండ్రి గురుమూర్తి నీ సన్మానించిన మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్. అనంతరం ఆయన కు నల్లపాటి శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకంగా 11 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జక్కుల వినోద్ మాట్లాడుతూ నన్ను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం చేసిన నల్లపాటి శ్రీరామ్ ఫౌండేషన్,మునగాల కు కృతజ్ఞతలు తెలిపారు.

## గృహజ్యోతి లబ్ధిదారుల పత్రాలు అందజేత

**నార్కట్ పల్లి, జనవరి 13 ( ప్రజా జ్యోతి**

): నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం గోపాలయపల్లి గ్రామంలో 336 మంది లబ్ధిదారులకు గృహ జ్యోతి మంజూరు పత్రాలను సర్పంచ్, మాజీ ఎంపిటిసి, మచ్చ జయసుధ, ముత్యాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరిగళ మమత నరసింహ, మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, చిన్న భద్రాచలం, దేశ గాని భవాని, వేణు, రాము పాల్గొన్నారు.



# పెండింగ్ వివరాలన్నింటిని వెంటనే సమర్పించాలి

**సేకరించిన భూమి, చెల్లింపులు, పెండింగ్ భూసేకరణ, తదితర వివరాలన్నింటిని వెంటనే సమర్పించాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ జనవరి 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద ఇప్పటి వరకు సేకరించిన భూమి, చెల్లింపులు, పెండింగ్ భూసేకరణ, తదితర వివరాలన్నింటిని వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్, పంపు హౌస్ లను పరిశీలించారు. ముందుగా బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ చేరుకున్న జిల్లా కలెక్టర్ బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సాగునీరు, ఇప్పటివరకు అయిన పనులు, పెండింగ్ భూ సేకరణ, ఇప్పటివరకు భూసేకరణకు చేసిన చెల్లింపులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజక్ట్ పర్యవేక్షక ఇంజనీర్ బద్రు ప్రాజెక్టు వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చేసిన భూసేకరణ పనులు, వాటికి చేసిన చెల్లింపులు, ప్రాధాన్యత క్రమంలో చెల్లించాల్సిన చెల్లింపులు, నిధులు, పెండింగ్ వివరాలన్నింటిని వెంటనే తనకు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పంపు హౌస్ ను పరిశీలించి వివరాలను కనుక్కున్నారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ చంద్ర, డిఇ లు పిచ్చయ్య, మారం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నిర్మాణ పనులను తనిఖీ

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పగించాలి**

**పాఠశాల నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలి**

**భవనానికి బీటలు రావడం, నాణ్యత లోపించడం వంటివి ఉండకూడదని, ఒకవేళ అలాంటివి జరిగితే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

(మొదటి పేజీ తరువాయి)

ఆగరాదని, నిర్దేశించిన సమయానికి ముందే నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని, ముఖ్యంగా వచ్చే విద్యా సంవత్సరం నాటికి అకాడమిక్ బ్లాక్, తరగతి గదులను పూర్తి చేసి ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్ ను ఆదేశించారు. ఇందుకు గాను టైం షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని నిర్దేశించిన సమయం ప్రకారం పనులు పూర్తి చేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని, భవనానికి బీటలు రావడం, నాణ్యత లోపించడం వంటివి ఉండకూడదని, ఒకవేళ అలాంటివి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నిర్మాణాలు పూర్తయినట్లుగా నిధులు సైతం విడుదల చేస్తున్నదని, అందువల్ల ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి కాంపౌండ్ వాల్ తోపాటు, పాఠశాలకు సంబంధించిన స్థలం మొత్తం భద్రతగా ఉండేలా చూసుకోవాలని ఈ ఈ ని ఆదేశించారు. మునుగోడు పాఠశాల నిర్మాణ పనులను సైతం ఇదేవిధంగా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. తక్కిన నియోజకవర్గాలలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల



పనులకు సంబంధించిన స్థలాలను వెంటనే పొజిషన్లోకి తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ ఈ బాల ప్రసాద్ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను జిల్లా కలెక్టర్ కు మ్యాప్ ద్వారా పాఠశాల బ్లాక్ లు, డార్మెటరీ, తరగతి గదులు, ప్రిన్సిపల్, సిబ్బంది క్వార్టర్స్ తదితర అన్ని వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,నల్గొండ తహసిల్దార్ పరశురాం, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# బండ కొత్తపల్లిలో బెల్ట్ షాపుల నిషేధం

**మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు : సర్పంచ్ గద్వాల ఉపేందర్**

**గుండాల, జనవరి 13 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ గ్రామ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది.గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయాలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం వల్ల గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగడంతో పాటు కుటుంబాలపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. గ్రామంలో శాంతి, భద్రతలు, మహిళలు–యువత భవిష్యతును దృష్టిలో ఉంచుకుని బెల్ట్ షాపుల నిషేధం అమలులోకి తీసుకొచ్చామని తెలిపారు.గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామస్తులను కోరారు.ఈ సమావేశంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన క్రికెట్ సంబరాలు

**విజేతగా నిలిచిన పి.వి.ఆర్ జట్టు**

**వడ్డెర రాజుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా సంబరాలు**

**విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే**

**క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని ఐకమత్యాన్నికి నిదర్శనం**

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**

నాగార్జునసాగర్ జనవరి 13 ప్రజా జ్యోతి నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని,నాగార్జునసాగర్ వడ్డెర రాజుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం పైలాన్ కాలనీ పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ క్రీడా పోటీలు అత్యంత హోరాహోరీగా కొనసాగింది,ఈ క్రీడా వేడుకల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి హాజరయ్యారు,ఈ క్రీడ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన పి.వి.ఆర్ జట్టు ప్రథమ విజేతగా నిలిచింది,ఫ్రెండ్స్ ఫరెవర్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది, మొదటి విజేత రెండవ విజేత జట్టుకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ దేవర్ల సైదేశ్వర్ రావు,పోచమ్మ గుడి ఉపాధ్యక్షులు ఈర్ల భానుచందర్,బత్తుల వెంకటేశ్వర్లు ల తో కలిసి విజేతలకు బహుమతులను అందజేశారు, మొదటి విజేత పి.వి.ఆర్ జట్టుకు ?1,00,000 నగదు బహుమతి చెక్కు,మెరిసే ట్రోఫీని అందజేశారు,రెండవ విజేత గ నిలిచిన ఫ్రెండ్స్ ఫరెవర్ జట్టుకు ?50,000 నగదు బహుమతి చెక్కు మరియు ట్రోఫీని అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని,ఐకమత్యాన్ని పెంచుతాయని, పేర్కొన్నారు,ఎంపీ రఘువీర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు,ఈ టోర్నమెంట్ కు పలువురు ప్రముఖులు దాతలుగా నిలిచారు,మొదటి బహుమతి 1,00,000 పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ దేవర్ల సైదేశ్వర్ రావు,రెండవ బహుమతి 50,000 పోచమ్మ గుడి ఉపాధ్యక్షులు ఈర్ల భానుచందర్,టోర్నమెంట్ నిర్వహణ కోసం బత్తుల వెంకటేశ్వర్లు 50,000, దాతలుగా అందించారు,ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజర్ గ గోపాల్,ఈర్ల శేజర్ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత ప్రసాద్,స్థానిక నాయకులు బత్తుల సతీష్ ఓబీసీ నాయకులు జంగన్న,నందికొండ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, రంగారెడ్డి,ముస్లిం మైనార్టీ నాయకులు ముజీబ్,నాయకులు వడ్డెర రాజుల సంఘం ప్రతినిధులు,స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.





# మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్లను తక్షణమే నియమించాలి




**గుండాల, జనవరి 13 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకాన్ని తక్షణమే చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.రేషన్ డీలర్లు లేకపోవడం వల్ల ప్రజలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు సకాలంలో అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు.మండల పరిధిలోని గంగాపురం,రామారం, పాచిల్ల,గురుజుబావి తదితర గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి,ఓబీసీ మాజీ ఉపాధ్యక్షులు జక్కుల రామచంద్ర యాదవ్, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రావుల మల్లేష్, మండల జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి,మండల కోశాధికారి పరమేశ్వరి, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి క్యాలెండర్ ని ఆవిష్కరించిన డిండి సిఐ బీసన్న, ఎస్ఐ నాగేంద్ర.

## తక్కువ కాలంలో ఎక్కువ ప్రజాదారణ పొందిన పత్రిక

**దేవరకొండ, జనవరి 13 (ప్రజా జ్యోతి):**

తక్కువ కాలంలోనే ఎక్కువ ప్రజాదారణ పొందిన ప్రజా జ్యోతి పత్రికను మంగళవారం డిండి సీఐ బిసన్న, మరియు నేరేడుగుమ్మ ఎస్ ఐ నాగేంద్ర ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.పోలీస్ వ్యవస్థ ప్రజల రక్షణ కోసమే పనిచేస్తుందని, అయితే ప్రజల సహకారం లేకుండా శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం కాదన్నారు. నేర నిరోధంలో మీడియా అవగాహన కల్పించడం ద్వారా పోలీస్ శాఖకు బలంగా నిలవగలదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై సమయోచిత స్పందన రావాలంటే పత్రికలు నిజాయితీతో ప్రశ్నించే ధైర్యం ఉండాలన్నారు.యువతను తప్పుదారుల వైపు నడిపించే మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు వంటి సమస్యలపై సమాజం అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు..అలాగే మహిళలపై జరుగుతున్న వేధింపులు, అన్యాయాలపై కఠిన చర్యలు తప్పనిసరని, బాధితులకు న్యాయం చేకూర్చడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల రిపోర్టర్ జెట్టి శంకర్ యాదవ్,నగేష్ మరియు పీఏపల్లి రిపోర్టర్ ఏకసామి తదితరులు పాల్గొన్నారు.




# రామాంజి రెడ్డి దశదినకర్మలో ప్రముఖులు

**హాలియా,జనవరి13(ప్రజా జ్యోతి)**

మండలంలోని శ్రీనాథపురం గ్రామానికి చెందిన దివంగత కాలం రామాంజిరెడ్డి ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మంగళవారం కుటుంబ సభ్యులు కాలం రామాంజిరెడ్డి దశదినకర్మ నిర్వహించారు.ఈ దశదిన కార్యక్రమానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు ఆయనతోపాటు పలువురు ప్రముఖులు హాజరై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులను పలకరించి కాసేపు మాట్లాడారు.కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,గ్రంథలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,గజ్జల శివారెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి,ఎడవల్లి దిలీప్ రెడ్డి,బుర్రి రామ్ రెడ్డి,కాలం కృష్ణారెడ్డి,శేఖర్



రెడ్డి, రామచంద్రారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, యాదగిరిరెడ్డి,లక్ష్మారెడ్డి,షేక్ అబ్దుల్ కరీం,బుసిరెడ్డి ముట్టారెడ్డి, కోడుమూరు వెంకట్ రెడ్డి,బుసిరెడ్డి మధుసూదన్ రెడ్డి,గడ్డం సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలండర్ ఆవిష్కరణ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాజ్యోతి)**



:శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను సూర్యాపేట జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో మంగళ వారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర శెట్టి నాగరాజు లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనముగా స్థాపించిన శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సమాజంలోని అట్టడుగు పేద వర్గాలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు.మొట్ట మొదటిసారి శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సూర్యాపేటలోని పలు దేవాలయాలలో వేంచేసియున్న దేవతామూర్తులతో రూపొందించిన కార్యక్రమంలో కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్(టిటిడి) తప్పి అనిల్ కుమార్ వీరవెల్లి విజయ్ శంకర్, మహంకాళి ప్రణీత్, వాసా చంద్రశేఖర్ కమిటీ సభ్యులు పోలా లక్ష్మీనారాయణ,కోట శివ,చల్లా శశిధర్,కొండ అనిల్, బిక్కుమల్ల సంతోష్,మిర్యాల పవన్,బెలిదే అంజయ్య,గుడిపాటి శ్రీనివాసు పాల్గొన్నారు.

## క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాజ్యోతి):క్రీడలు శరీరక దృఢత్వంతో పాటు,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బిజెపి జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో జె ఎస్ స్పోర్ట్స్ బాక్స్ క్రికెట్ స్టేడియం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రీడాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.పట్టుదల ఉంటే



ఏదైనా సాధించవచ్చు అని,క్రీడ పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమిలో పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.క్రికెట్ స్టేడియాన్ని సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని ఈ స్టేడియంలో రెండు గంటలకు ఉదయం 900 రూపాయలు,నైట్ 1100 అని,మూడు గంటలకు ఉదయం 1300 రూపాయలు నైట్ 1600 అని ఈ అవకాశాన్ని సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నేరెళ్ల మధు గౌడ్,సలిగంటి నాగయ్య,సలిగంటి ఉప్పలయ్య,నిమనగోటి వెంకట్,రవీందర్,సత్యం,నరేష ్,మధు,సత్యం,పోలగాని ఉపేందర్,ఖమ్మంపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జడ్పీహెచ్ఎస్ కుడకుడ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ కుడకుడలో 2000-01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు.25ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు.నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.తమ విద్యార్థులు నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులు ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు,ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ,చదువుతో నేడు తాము వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అక్కిరెడ్డి,సత్యనారాయణరావు,నర్సిరెడ్డి,కృష్ణయ్య శెట్టి,కృష్ణారెడ్డి,రాజేందర్ రెడ్డి,నాటి విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలోని నూతన సర్పంచులకు శిక్షణ

భూదాన్ పోచంపల్లి, జనవరి 13 (ప్రజాజ్యోతి)

తాజాగా గ్రామపంచాయతీ సర్పంచులుగా ఎన్నికైన జిల్లాలోని సర్పంచులకు రామానంద తీర్థా గ్రామీణ సంస్థలో నాలుగు విడతలుగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందిన ఎంపీడీవోలు, ఎంపీలు, ఇతర నిపుణులచే ఐదు రోజుల పాటు సర్పంచులకు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకు హాజరయ్యే సర్పంచులకు నివాస వసతి, భోజన సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు శిక్షణ సంస్థ ప్రతినిధి రాఘవేంద్రరావు, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక ఎంపీడీవో భాస్కర్, మాజీ ఎంపీఓ తదితరులు రామానంద తీర్థా సంస్థలో వసతులను పరిశీలించారు. మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీన ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.



# చిట్యాల అమ్మవారి ఆలయం వద్ద సంక్రాంతి సంబరాలు

### సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ.....

### చిట్యాల లో వినూత్న కార్యక్రమం, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు సందడి

చిట్యాల జనవరి 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మన సంస్కృతి సంప్రదాయాల కు ప్రతిరూపాలైన భోగిమంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు మంగళవారం ప్రదర్శించారు. పట్టణ చరిత్రలో తొలిసారిగా ఆలయ కమిటీ ఛైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు విచ్చేసి సంబరాల్లో పాలుపంచుకున్నారు. ముందుగా స్థానిక శివాలయంలో పూజలు చేసిన అనంతరం సన్నాయి, మేళతాళాల చప్పుడుతో కాగడా జ్యోతితో అమ్మవారి ఆలయం వద్దకు విచ్చేసి భోగి మంటలను వెలిగించారు. చైర్మన్, డైరెక్టర్లు, పట్టణవాసులు, మహిళలు ఉత్సాహంగా డీజే సాంగ్స్ తో నృత్యం చేశారు. హరిదాసు సందడి చేశాడు. మహిళలు చిన్నారులు హరిదాసుతో ఫోటోలు దిగి సంబరపడ్డారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, వరకాంతం నరసింహారెడ్డి, వనమా నిఖిల్ కుమార్, పట్టణ ప్రముఖులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, తెరేటుపల్లి హనుమంతు, పాటి మాధవరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, పందిరి రమేష్, గుండెబోయిన సైదులు, బొబ్బలి రామ్ రెడ్డి, బెల్లి సత్తయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, జిట్టా రవి, సిల్వేరు శేఖర్, బూర్గు కృష్ణయ్య, ఏళ్ల బయన్న, బుస శ్రీనివాస్, రాపోలు లక్ష్మయ్య, అల్లే శ్రీహరి, మధు, కుమ్మరి రవి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భోగి పండుగ సరికొత్త కాంతులు తీసుకురావాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

**తుంగతుర్తి, జనవరి 13,(ప్రజా జ్యోతి):**



తుంగతుర్తి,మద్దిరాల నూతనకల్ మండల ప్రజలందరికీ తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే వేడుక భోగి అన్నారు. ఈ భోగి భోగభాగ్యాలతో పాటు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని చెప్పారు. శీతాకాలపు చల్లటి గాలులను చీల్చుతూ వెలిగించే భోగి మంటలు మీ జీవితంలో సరికొత్త కాంతులు తీసుకురావాలని అన్నారు. భోగి వేళ మీ జీవితంలో కూడా ఆటంకాలన్నీ తొలగిపోయి సకల శుభాలు జరగాలని తెలిపారు. మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని చింతకుంట్ల వెంకన్న కోరుకున్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆలేరు జనవరి 13 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్యాలెండర్ ను గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాజుల దశరథ, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ధారెడ్డి శేఖర్ రెడ్డి,వార్డు సభ్యులు మస్తాన్ బాబా, అచ్చిను బిక్షపతి, అరుణ,ఆంజనేయులు, మాజీ సర్పంచ్



శంకరయ్య, నరసయ్య, నాయకులు ఇమ్రాన్, లక్ష్మయ్య , ఆంజనేయులు, మల్లేశు, నరేష్, యాదగిరి, కిష్టయ పాల్గొన్నారు.

# పేదల ఇండ్లను ప్రోహిబిటెడ్ జాబితా నుంచి తొలగించాలి

మోత్కూరు, జనవరి 13 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుమారు 645 పేదల ఇండ్లను ప్రభుత్వం ప్రోహిబిటెడ్ (22ఎ) బ్లాక్ లిస్ట్‌లో చేర్చడం వల్ల బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరాలుగా నివాసంగా ఉంటున్న ఇండ్లపై అకస్మాత్తుగా 22(ఎ) నిబంధనలు వర్తింపజేయడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి, బ్యాంక్ రుణాలు కూడా పొందలేని పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరానగర్, రాజన్నగూడెం, సాయినగర్ కాలనీ, వడ్డెర వాడ, పద్మశాలి కాలనీ, డ్రైవర్ల కాలనీ, గాంధీనగర్, సుందరయ్య కాలనీ, కాశావాడ, కొండగడప, భుజలాపురం, అన్నెపు వాడ తదితర ప్రాంతాలతో పాటు మోత్కూర్ పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న పలు ఇండ్లను కూడా బ్లాక్ లిస్ట్‌లో చేర్చడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. తుంగతుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మోత్కూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీను మాట్లాడుతూ, ప్రోహిబిటెడ్ 22ఎ జాబితాలో చేర్చిన ప్రతి ఇంటిని తక్షణమే ఆ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతర ప్రజా పోరాటాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ మేరకు తహసీల్దార్ జ్యోతి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, దాసరి తిరుమలేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్, పురుగుల మల్లయ్య, గుంటి దేవా, డబ్బేటి రమేష్, మాజీ సర్పంచ్ భయ్యని పిచ్చయ్య, సీనియర్ నాయకులు మంచే గోవర్ధన్, చేతరాశి వెంకన్న, దాసరి నరేష్, అన్నందాసు విద్యాసాగర్, కొక బిక్షం, చుక్క వెంకన్న, బందేల శ్రీను, మోరిగాల రాజయ్య, మోరిగాల శ్రీను, భాషబోయిన బిక్షం, అన్నందాసు మచ్చగిరి, కొమ్ము సైదులు, కూరెళ్ల సైదులు, చుక్క అశోక్, కందుకూరు సురేందర్, దాసరి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

నాంపల్లి,జనవరి,13(ప్రజాజ్యోతి):మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ అకిటి ప్రమీల మహేశ్ ఆధ్వర్యంలో కంపచెట్లు, పిచ్చి మొక్కలను జెసిపి సహాయంతో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తూ, అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని తెలిపారు. స్థానిక ప్రజలు గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కందికట్టే వెంకటేష్, ఉపసర్పంచ్ రంగారావు సుభద్రమ్మ ,వార్డ్ సభ్యులు చిరంజీవి, సత్యనారి, వదాసు, అన్నేపక నాగరాజు, లింగయ్య, లక్మయ్య, గోవర్ధన్, వెంకటేశ్వరావు, వెంకటయ్య, మహేష్, మారయ్య,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

మునగాల జనవరి 13 (ప్రజా జ్యోతి):-- కీర్తిశేషులు నల్లపాటి వెంకట రామనరసయ్య జ్ఞాపకార్థం మంగళవారం మునగాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అనంతుల నాగయ్యకు సహాయం అందించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగయ్య కుడి కాలు విరగడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న వెంకట రామనరసయ్య అభిమానులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నాగయ్య కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు సభ్యుడు తాటికొండ సురేష్ , కుందూరు వీరభద్రం, వల్లోజు వెంకట కృష్ణ పాల్గొన్నారు. సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికుల ప్రశంసలు




### పోచంపల్లిలో డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల

భూదాన్ పోచంపల్లి, జనవరి 13 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ 2వ సాధారణ ఎన్నికలు 2026 నేపథ్యంలో పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలోని డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను మునిసిపల్ కమిషనర్ కె.అంజన్ రెడ్డి అధికారులు విడుదల చేశారు. మునిసిపల్ పరిధిలోని మొత్తం 13 వార్డులకు సంబంధించి ఒక్కో వార్డుకు రెండు పోలింగ్ స్టేషన్ల చొప్పున మొత్తం 26 పోలింగ్ స్టేషన్లను నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ డ్రాఫ్ట్ జాబితా ప్రకారం ముక్తాపూర్ ఎమ్పిపిఎస్ లో 3, రేవనపల్లి ఎమ్పిపిఎస్ లో 3, పోచంపల్లి జడ్పీహెచ్ఎస్ లో 18, సీతవాణిగూడెం ఎమ్పిపిఎస్ లో 1, నారాయణగిరి ఎమ్పిపిఎస్లో 1 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రజల పరిశీలనార్థం మంగళవారం పోచంపల్లి మునిసిపల్ కార్యాలయంలోని నోటీసు బోర్డు పై ప్రచురించినట్లు మునిసిపల్ కమీషనర్ తెలిపారు. సంబంధిత వార్డుల ప్రజలు జాబితాను పరిశీలించి తమ సూచనలు లేదా అభ్యంతరాలు ఉంటే మునిసిపల్ కార్యాలయానికి తెలియజేయవచ్చని అధికారులు సూచించారు.



# బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలి

**ఈనెల 21న చలో హైదరాబాద్ కు తరలి రావాలి**

**ఎమ్మార్పీఎస్ దక్షిణాది జిల్లాల అధ్యక్షులు చింతా బాబు మాదిగ**

**కోదాడ టౌన్, జనవరి 13 (ప్రజా జ్యోతి):**

అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మార్పీఎస్ దక్షిణాది జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ యువసేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఈనెల 21న చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ నాయకత్వంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన మాదిగ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు జరిగే



ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్య స్థాపనకు బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ అగ్రవర్ణ పేదలను కలుపుకొని వచ్చే అన్ని ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు,బొల్లెపోగు స్వామి, పిడమర్తి బాబురావు, నారకట్ల ప్రసాద్, కొత్తపల్లి శ్రీను, ఏర్పుల చిన్ని, యలమర్తి ఉపేందర్, పాలడుగు సంజీవ్, గజ్జి మస్తాన్, గంధం జానీ, చంటి,శ్రీను, నరేష్, చింత రాహుల్ పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..గిద్దె రాజేష్

**మునగాల జనవరి 13 (ప్రజా జ్యోతి):--**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయకుండా ప్రజాభవన్‌లో వికలాంగుల సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడడం దురదృష్టకరమని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.
మంగళవారం మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెన్షన్ పెంపు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.
నిజంగా వికలాంగుల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే, మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరారు.



# ప్రయాణంలో నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు

**రోడ్డు ప్రమాదాల నివారణకోసం పోలీసులు నిరంతరం కృషి**

**కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి**

**కోదాడ రూరల్. జనవరి 13. (ప్రజా జ్యోతి) :**



వాహనదారుల నిర్లక్ష్యంతోనే అధిక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో ప్రారంభించిన అరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా కోదాడ రూరల్ పరిధి రెడ్లకుంట గ్రామం నందు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు, వాటి పరిణామాలు, రోడ్డు ప్రమాదాల నివారణకోసం పోలీసు నిరంతరం కృషి చేస్తున్నారు అన్నారు. ప్రయాణ సమయంలో వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని,రోడ్డుపై నియమాలు పాటించాలని,ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి.సీటు బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. మద్య మత్తులో వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని నేరమని తెలిపారు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు తప్పని హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు, త్రిబుల్ రైడింగ్ నిర్వహించడం బైక్ రేసింగ్ లు పెట్టడం లాంటివి చేయకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఎంవిఐ జిలాని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, ప్రజలు పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు

# కూచిపూడి గోపాలమిత్ర భవనానికి మరమ్మతులు ఎప్పుడూ

**జెడ్పిటిసి మందలపు కృష్ణకుమారి చొరవతో పూర్తి**

**పనులు పూర్తయ్యాక వరదలకు దెబ్బతిన్న భవనం**

**పట్టించుకోని అధికారులు**

**మరమ్మతులు చేసి అందుబాటులోకి**

**తీసుకురావాలని పాడి రైతుల కోరిక**



కోదాడ రూరల్. జనవరి 13 (ప్రజాజ్యోతి) కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన గోపాలమిత్ర భవనానికి ప్రారంభ మోక్షం ఎప్పుడు? ఒక ప్రశ్నగా మారింది. గత ప్రభుత్వాలు మారుతున్న భవనం మాత్రం ప్రారంభం కి నోచుకోవడం లేదు. గత తొమ్మిదేళ్ల క్రితం గ్రామ శివారులో రూ 7.50 లక్షలతో గోపాలమిత్ర భవన నిర్మాణాన్ని నిర్మాణాన్ని ప్రారంభించారు. నిధులు ఉన్నంతవరకు పనులు వేగంగానే జరిగాయి. కానీ నిధులు అయిపోయి మిగతా పనులకు నిధులు లేక అంతర్గత పనులు నిలిచిపోయాయి. ఎలక్ట్రికల్ వర్క్ శానిటేషన్ ఫ్లోరింగ్ వంటి పనులు మిగిలిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోపాలమిత్ర భవన పనులు పూర్తి చేయించాలని పట్టుదలతో తాజా మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దివంగత మందలపు కృష్ణకుమారి జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరు చేయించి మిగిలిన ఫ్లోరింగ్ టాయిలెట్స్ టైల్స్ ఎలక్ట్రికల్ పనులు కాంట్రాక్టర్ ను ఒత్తిడి చేసి శరవేగంగా పనులు పూర్తి చేయించారు. మరో పది పదిహేను రోజుల్లో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఏర్పాట్లు చేస్తుండగా 2024 సెప్టెంబర్ లో వచ్చిన భారీ వరదలకు కూచిపూడి వాగు ఉధృతితో భవనం ఓవైపు పునాదులతో సహా దెబ్బతిన్నది. వరదలకు ఓవైపు పిల్లర్ తో సహా బయటపడి భవనం అడుగుభాగం కొట్టుకుపోయింది.దీంతో ఆ భవనం ప్రారంభం కి నోచుకోకుండా ఆగిపోయింది.స్థానిక శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి గోపాలమిత్ర భవనానికి మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి ని కూచిపూడి కూచిపూడి తండా గ్రామాల పాడి రైతులు కోరుతున్నారు.

# భూ భారతి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి -- సిపిఎం

**గుండాల, జనవరి 13 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఆన్లైన్ కేంద్రాల నిర్వాహకులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గుండాల మండల కేంద్రంలో ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతుల అమాయకత్వం,నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని కొంతమంది ఆన్లైన్ కేంద్రాల నిర్వాహకులు భూ భారతి సేవల పేరుతో ఎలాంటి రశీదులు ఇవ్వకుండా అధిక మొత్తంలో ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.వసూలు చేసిన సొమ్మును ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా తమ వ్యక్తిగత ఖాతాల్లో వేసుకొని అక్రమార్జనకు పాల్పడుతున్నారని తెలిపారు.ఇటువంటి అక్రమాలకు పాల్పడిన ఆన్లైన్ కేంద్రాల నిర్వాహకులపై విచారణ జరిపి,అక్రమంగా వసూలు చేసిన మొత్తాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా



సంబంధిత ఆన్లైన్ కేంద్రాల అనుమతులను వెంటనే రద్దు చేసి,బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజల పక్షాన నిలిచిన ప్రజా జ్యోతి

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై, ఎంఈఓ

గరిడేపల్లి,జనవరి 13(ప్రజా జ్యోతి):






ప్రజల పక్షాన నిలిచిన ప్రజా జ్యోతి విశ్వసనీయతను చాటుకుందని ఎస్సై చలికంటి నరేష్,ఎంఈఓ ఛత్రు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ప్రజా జ్యోతి వార్షిక క్యాలెండర్ ను ఎస్సై, ఎంఈఓ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఎస్సై మాట్లాడు తూ ప్రజా సమస్యలను నిర్భయం గా వెలుగులోకి తీసుకొస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రజా జ్యోతి దినపత్రిక సేవలు సమాజానికి అవసరమని అన్నారు.ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా ప్రచురిస్తూ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ప్రజా జ్యోతి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఎంఈఓ మాట్లాడుతూ,ఈ దిన పత్రికలో పొందుపరిచిన అంశాలు విద్యార్థులకు,యువతకు మార్గదర్శ కంగా నిలుస్తాయని తెలిపారు. విద్యతో పాటు నైతిక విలువలు కూడా ఎంతో అవసరమని,అలాంటి విలువలను ప్రజా జ్యోతి క్యాలెండర్ ప్రోత్సహిస్తోందని అన్నారు.భవిష్య త్తులో కూడా ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగా లని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ప్రజా జ్యోతి ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పదో తరగతి పూర్వ విద్యార్థులు



గుండాల, జనవరి 13 (ప్రజా జ్యోతి):

గుండాల మండలంలోని రామారం గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రవీణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న 2016--2017 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తీవ్రంగా దిగ్భ్రాంతికి గురయ్యారు.చిన్ననాటి మిత్రుడి అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మిత్రులు ప్రవీణ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబానికి తమ వంతు సహాయంగా రూ.23,100 నగదు మరియు 50 కిలోల బియ్యాన్ని ప్రవీణ్ తల్లికి అందజేశారు. కష్ట సమయంలో మిత్రులందరూ కలిసి కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ధార స్వామి,అన్నెపర్తి లక్ష్మణ్,బెల్లంకొండ పవన్,నోముల మధు,కొండూరు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకండి.. బీఆర్ఎస్ జెండా ఎగరవేయండి

– మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జనవరి 13 (ప్రజాజ్యోతి)



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పోరాడితే విజయం తథ్యమని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ, కార్యకర్తలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. మున్సిపల్ గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి పార్టీ బలాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, కందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బత్తు లింగస్వామి, గుండు మధు తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు భద్రతకు యువతే అంబాసిడర్లు

కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి

కోదాడ టౌన్, జనవరి 13 ( ప్రజా జ్యోతి):

దాల నివారణలో యువత కీలక పాత్ర పోషించాలని, వారు సమాజానికి రోడ్ సేఫ్టీ అంబాసిడర్లుగా మారాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా 'అరైవ్ ఎలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మైదానంలో క్రీడల్లో పాల్గొంటున్న యువతను ఉద్దేశించి రోడ్డు నియమాలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ,ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాల బారిన పడుతూ అత్యధికంగా యువత ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం ప్రాణాంతకమని యువతకు




సూచించారు.రోడ్డు నియమాలు పాటించడం కేవలం వ్యక్తిగత భద్రతకే కాకుండా సమాజ భద్రతకు కూడా అవసరమని తెలిపారు. యువతలో చైతన్యం పెరిగితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. నేటి సమాజంలో యువకుల పాత్ర ఎంతో కీలకమని, యువతే దేశ భవిష్యత్తు అని కొనియాడారు.రోడ్డు భద్రతకు సంబంధించిన పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. యువత స్వయంగా మార్పుకు నాంది పలికి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆయన హెడ్ కానిస్టేబుల్ గంట సత్యనారాయణ, కానిస్టేబుల్ భద్రాచలం, యువత పాల్గొన్నారు.

# ఆలయ పున: నిర్మాణానికి పాలకవర్గ సహకరించాలి


నార్కట్ పల్లి, జనవరి 13 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పున: నిర్మాణానికి గ్రామ పంచాయతీ పాలకవర్గ సహకరించాలని ఆలయ అర్చకుడు గుండె పూడి జానకి రామ శర్మ, సహాయ అర్చకులు ఉత్తర పల్లి నరసింహచార్యులు ఆలయ భక్త మండలి సభ్యులను కోరారు. మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపార, విద్యావేత్త యాద వెంకన్న సునీత దంపతులు కుటుంబ సభ్యులు దాతలుగా చేపట్టనున్న ఆలయ పున : నిర్మాణ పనులపై సందర్భంగా మంగళవారం ఆలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, అన్ని వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఆలయ పునర్నిర్మాణం ఎందుకు చేపట్టాసి వస్తుందో, చేపట్టాల్సిన పనులేమిటో పాలకవర్గానికి, పుర ప్రముఖులు, అర్చకులు హనుమాన్ వ్యక్తమండలి సభ్యులకు వివరించారు. ఎంతో పురాతనమైన ఈ ఆలయం గతం నుంచి భక్తులు, దాతల చేయూతతో దినదిన అభివృద్ధి చెందుతున్న విషయాన్ని వివరించారు. అదే క్రమంలో ఇప్పుడు ఆలయ పునర్నాణంలో భాగంగా నూతన ధ్వజస్తంభం, సలహారం, అర్చకుని గది వంటివి నిర్మాణానికి భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ అధికారి చే ప్లాన్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, హనుమాన్ భక్త మండలి సభ్యులు పసునూరి శ్రీనివాస్, దయాకర్, పసునూరు రమేష్, దోసపాటి ప్రసాద్, విష్ణు, కోటయ్య, గోదాల వెంకటరెడ్డి, సామ కొండల్ రెడ్డి, బిల్లం కంటి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# అరైవ్ ఏలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం ప్రారంభం

ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా ఇంటికి చేరాలన్నది లక్ష్యం

ఎస్సై చలికంటి నరేష్



**గరిడేపల్లి,జనవరి 13(ప్రజా జ్యోతి):**

ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా ఇంటికి చేరాలన్నది మా ప్రధాన లక్ష్యమని ఎస్సై చలిగంటి నరేష్ అన్నారు.మంగళవారం సూర్యా పేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని కల్మల్ చెరువు రోడ్డు నందు రోడ్డు ప్రమాదాలను తగ్గించ డానికి ముఖ్యమైన కార్యక్రమం అరైవ్ ఏలైవ్ ను స్థానిక ఎస్సై ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం,వేగ నియంత్రణ,హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలపై దృష్టి సారించడం పట్ల లక్ష్యంగా పెట్టబడిందన్నారు.రోడ్డు ప్రమాదాలు చాలా ఎక్కువగా యువతలో,విద్యార్థులలో జరిగే ప్రమాదాలేనని,అందుకే ఈ అరైవ్ ఏలైవ్ కార్యక్రమం ద్వారా ప్రత్యేక అవగాహన,హెచ్చరికలు,మరియు రోడ్డు నిబంధనల ప్రకటనలు జరుపుతున్నాం అని తెలిపారు.

# రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు

**తుంగతుర్తి, జనవరి 13, (ప్రజా జ్యోతి):**

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు . రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం




తుంగూరుతి పట్టణ కేంద్రంలో స్థానిక ప్రజలకు వాహనదారులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలో ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రాణం నష్టాన్ని తగ్గించేందుకు ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ సీట్




బెల్ట్ ధరించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నియమాలు పాటిస్తే ఇంటికి సురక్షితంగా చేరుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడకూడదని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అలాగే ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే ఆటోలు ఇతర ప్రైవేటు వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని హెచ్చరించారు. డ్రంకెన్ డ్రైవ్ తో రాంగ్ రూట్లో వాహనాలు నడిపి ప్రాణాలను కొని తెచ్చుకోవద్దని అన్నారు. విద్యార్థులు కూడా ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సీఐ వాహనదారులు ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.

# జయహెూ రధసారధి డ్రైవర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలపై అవగహన

**కోదాడ రూరల్. జనవరి 13. ( ప్రజా జ్యోతి )**

డ్రైవర్లకు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోదాడ డి ఎస్ పి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం జయహెూ రధసారధి డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు కోదాడ మండలంలోని రామాపురం క్రాస్ రోడ్డు నందు వెంకటేశ్వర ఫంక్షన్



హాల్ లో రోడ్డు ప్రమాదాల నివారణ కై లారీ నడిపే డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పై వాహనాలు నడిపే డ్రైవర్లకు పూర్తిస్థాయిలో అవగాహన లేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి డ్రైవరు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునని పేర్కొన్నారు. వాహనాలు నడిపే వ్యక్తులు అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని తెలిపారు.వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని,సెల్ ఫోన్ మాట్లాడరాదని అన్నారు.



# జీతాలు చెల్లించకపోతే ధర్నా చేయడానికి సిద్ధం

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు

భువనగిరి,జనవరి 13 (ప్రజాజ్యోతి)ఎన్ హెచ్ ఎం అవుట్సోర్సింగ్,అండ్ కాంట్రాక్ట్ లో పనిచేసే ఉద్యోగస్తులకి గత 4,నెలల నుంచి జీతాలు రాకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని తెలియజేస్తూ జీతాలు రానట్లయితే ఈ జనవరి 22 తేదీన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు హైదరాబాద్ కోటీలో ధర్నా చేయడానికి సంబందించిన నోటీసులు డాక్టర్ పాండు నాయక్ వైద్య కళాశాల సూపరింటెంట్ ఆర్ ఎం ఒ డాక్టర్ రాజేందర్,కి ధర్నా నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత చాలా రోజుల నుండి జీతాలు



రాక నానా అవస్థలు పడుతున్నామని భార్య పిల్లలను పోషించలేక అప్పులు చేయాల్సి పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబాలు రోడ్డు మీద పడక ముందే వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు.లేని యెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో షాహిద్ అలీ మొహమ్మద్ అజెమొద్దీన్, సుమలత గీతారాణి,నాగ భారతి పి. అనిత,బి,అనిత,బి అనిత టి, అనిత,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కప్--2026 క్రీడా పోటీల ప్రచార ర్యాలీ

**గరిడేపల్లి,జనవరి 13(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రమైన గరిడేపల్లిలో ముఖ్యమంత్రి కప్--2026 రెండవ విడత క్రీడా పోటీలకు ప్రచార ర్యాలీ మంగళవారం నిర్వహించారు.జన వరి 17 నుంచి గ్రామ పంచాయతీ స్థాయిలో పోటీలు ప్రారంభమై, మండల,అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా స్థాయిలుగా కొనసాగి ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి లో పోటీలు జరగనున్నట్లు అధికా రులు తెలిపారు.యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని ప్రతిభ చాటాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్రవంతి ఎంపీడీవో సరోజ,ఎస్సై చలికంటి నరేష్,ఎంఈఓ చత్రు నాయక్,త్రిపురం అంజన్ రెడ్డి,బండ నర్సిరెడ్డి,మేకపోతుల అఖిల్ చిరంజీవి,పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావు,తబ్రేజ్,ఆర్ఐలు ప్రవీణ్, రాంబాబు,జాన్ ఖాన్,గుండు సైదులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అభిలాష్ నాయక్ ట్రోఫీ విజేతలకు బహుమతులు

దేవరకొండ, జనవరి 13(ప్రజా జ్యోతి ) దేవరకొండ పట్టణంలోని జెడ్పీ హైస్కూల్, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన దేవరకొండ యువ నాయకులు నేనావత్



అభిలాష్ నాయక్ ట్రోఫీ కబడ్డీ, క్రికెట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని, విజేత బహుమతులను ప్రజా ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు మరియు కుటుంబ సమేతంగా కలిసి ప్రథమ,ద్వితీయ బహుమతులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,అభిలాష్ నాయక్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని గిరిజన ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రభుత్వం క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రికెట్, కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు.

# ఆల్ ఇండియా సౌత్ జోన్ క్రికెట్‌కు వినోద్ ఎంపిక

### యువ నాయకుడు త్రిలోక్ చౌదరి సత్కారం

మునగాల జనవరి 13 (ప్రజాజ్యోతి):--
మునగాల మండల కేంద్రానికి చెందిన జక్కుల గురుమూర్తి కుమారుడు జక్కుల వినోద్ ఆల్ ఇండియా సౌత్ జోన్, ఇంటర్ యూనివర్సిటీ ఎస్పిఆర్టియు యూనివర్సిటీ నుంచి క్రికెట్ క్రీడాకారునిగా ఎంపికై మునగాల మండలానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా మునగాల గ్రామానికి చెందిన యువ నాయకుడు దేవినేని త్రిలోక్ చౌదరి వినోద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, క్రీడా ప్రోత్సాహంగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా గ్రామ స్థాయిలోని ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఆయన అన్నారు.త్రిలోక్ చౌదరి మాట్లాడుతూ వినోద్ భవిష్యత్తులో ఇంకా కష్టపడి శ్రమించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇలాంటి విజయాలు గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.అదేవిధంగా మునగాల గ్రామంలో యువ నాయకుడిగా అనేక సేవా కార్యక్రమాలు, స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నామని,



ముఖ్యంగా యువతను క్రీడలు, విద్య, సామాజిక సేవల వైపు ప్రోత్సహించడం తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం యువత ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువత, క్రీడాభిమానులు పాల్గొని వినోద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

### ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి



దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్

దేవరకొండ, జనవరి 14(ప్రజా జ్యోతి ) దేవరకొండ నియోజకవర్గం ప్రజలందరికీ మరియు తెలంగాణ రాష్ట్రం ప్రజలందరికీ దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు.ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని,నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# సమాజాన్ని చైతన్యపరిచే సందేశాలతో ప్రజా జ్యోతి క్యాలెండర్ రూపకల్పన

### నిష్పక్షపాత వార్తా కథనాలతో ప్రజల నమ్మకం సంపాదించిన ప్రజా జ్యోతి

### నిజాయితీ గల జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం ప్రజాజ్యోతి

### గ్రామీణ జీవన వాస్తవాలను ప్రతిబింబించిన ప్రజా జ్యోతి క్యాలెండర్

### మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్

**నడిగూడెం , జనవరి 13, ప్రజా జ్యోతి:**

ప్రజా సమస్యలే కేంద్ర బిందువుగా, ప్రజాస్వామ్య పరిరక్షణే నిరంతరం ముందుకు సాగుతున్న ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎప్పుడు తిరుపతమ్మ సుధీర్ నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగల జర్నలిజాన్ని కొనసాగిస్తున్న ప్రజాజ్యోతి పత్రిక మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుతూ ఈ క్యాలెండర్ ను ప్రజలకు అంకితం చేసిందని కేవలం వార్తలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాలతో మమేకమై వారి కష్టనష్టాలను అక్షరాలా ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ముఖ్యంగా గ్రామీణ సమస్యలు, రైతు సమస్యలు, బడుగు బలహీన వర్గాల గొంతుకగా ప్రజా జ్యోతి పత్రిక నిరంతరం పోరాడుతుండడం అభినందనీయమని వారు



పేర్కొన్నారు. ఈ క్యాలెండర్ లో సమాజాన్ని చైతన్యపరిచే సందేశాలు, జాతీయ పండుగలు, ప్రముఖుల జయంతులు, సామాజిక బాధ్యతను గుర్తుచేసేలా రూపకల్పన చేయబడిందని తెలిపారు. ఇది కేవలం తేదీలను చూపే క్యాలెండర్ మాత్రమే కాకుండా ప్రజలను ఆలోచింపజేసే ఒక సామాజిక దర్పణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ప్రజాప్రతినిధులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు ప్రజా జ్యోతి పత్రిక జర్నలిజంలో విలువలకు ప్రాధాన్యత ఇస్తూ, నిష్పక్షపాత వార్తా కథనాలతో ప్రజల నమ్మకాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఆధునిక కాలంలో వాణిజ్య ధోరణులు పెరిగినప్పటికీ, ప్రజల పక్షాన నిలబడే పత్రికగా ప్రజా జ్యోతి తన ప్రత్యేకతను నిలుపుకుంటుందని కొనియాడారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రజా జ్యోతి పత్రిక మరో రాయిగా నిలిచిందని, రానున్న రోజుల్లో మరింత ప్రజోపయోగ కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను అక్షరాల రూపంలో నిలిపే ప్రజా జ్యోతి పత్రిక మరిన్ని సంవత్సరాలు ప్రజాస్వామ్యానికి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారిదిగా ఉండాలి .

### ఎస్సై అజయ్ కుమార్ .

ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారధిగా నిలవాలని నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు మండల కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నిజాలను నిర్భయంగా నిరూపిస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే



పత్రికలకే ఎల్లప్పుడూ ప్రజాధరణ ఉంటుందన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి అధికారులను ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజా ఆదరణ మరింతగా పొందాలని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి మండల రిపోర్టర్ షేక్ రఫీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని కలిసిన స్వామి

**ఆలేరు జనవరి 13 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు చిలుకు స్వామి మంగళవారం డాక్టర్ ఆర్ఎస్ రవికుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వక కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేశారు. తదుపరి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని చర్చేందుకు టిఆర్ఎస్ పార్టీ ముందుండాలని తెలియజేశారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేపం కుంటుపడిందని గుర్తు చేశారు. ఇప్పుడు దానిని దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నుంచే వచ్చే సంక్షేమ పథకం అందించే విధంగా చూడాలని తెలిపారు



# కొక్కిరేణిలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

మునగాల జనవరి 13 (ప్రజాజ్యోతి):--

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిపిఎం పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొక్కిరేణి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, సిపిఎం మండల కార్యదర్శి బిరి శ్రీరాములు, సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా, వట్టెపు సైదులు, మిట్టగడుపుల ముత్యాలు, జూలకంటి విజయలక్ష్మి, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు పాల్గొన్నారు. అలాగే ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ములకలపల్లి ఝాన్సీ లక్ష్మి, మండల కమిటీ సభ్యులు రేఖ, లింగయ్య, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, వెలిదండ మాజీ ఎంపీటీసీ యానాల సుశీల పాల్గొన్నారు. డివైఎఫ్ఐ నాయకులు చిన్న సైదులు, ములకలపల్లి నాగరాజు,



మామిడి గురుమూర్తి, ఇంటూరి హుస్సేన్, రేఖ నాగరాజు, రావులపెంట కోటయ్య, శ్రీను, సౌజన్యతో పాటు యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఉత్సాహంగా ప్రారంభించారు. కబడ్డీ పోటీల ద్వారా గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని నాయకులు పేర్కొన్నారు.

# ఉదయ సముద్రం ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ బడుగు చంద్రశేఖర్





నార్కట్ పల్లి, జనవరి 13 ( ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా నార్కట్ పల్లి, నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న భూ సేకరణ, రైతులకు చెల్లింపు లు తదితరుల వివరాలను వెంటనే సమర్పించాలని. అనంతరం సర్జి ఫుల్ హౌస్ ను ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తాసిల్దార్ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ నవీన్, జిపిఓ అనసూర్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, పాల్గొన్నారు.

# పండగపూట విషాదం.. ఆగి ఉన్న లారీని ఢీకొని యువ ఇంజనీర్ మృతి

**మిర్యాలగూడ, జనవరి 13,( ప్రజాజ్యోతి )**

: పండగ పూట విషాదం నెలకొంది.. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వచ్చిన యువ ఇంజనీర్ పండగపూట సొంత ఊరు వెళ్తూ ప్రమాదవశాత్తు ఆగి ఉన్న లారీని ఢీకొని మృత్యువాత పడిన సంఘటన మంగళవారం దామరచర్ల మండలం కొండ్రపోలు శివారులో అద్దంకి - నార్కట్ పల్లి రహదారిపై చోటు చేసుకుంది. వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం చెవులపల్లి గ్రామానికి చెందిన సోలంకి సాయికుమార్(25) ఇంజనీర్. గత ఆరు నెలలుగా దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఎస్ ఎల్ ఎన్ కన్స్ట్రక్షన్ కంపెనీలో ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. సంక్రాంతి పండగకు సొంత ఊరు వెళ్లేందుకు బైక్ పై బయలుదేరిన సాయికుమార్ కొండ్రపోలు శివారు పెట్రోల్ బంక్ వద్ద మరమ్మత్తుల కోసం నిలిపి ఉన్న లారీని వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో





తీవ్ర గాయాల పాలయ్యారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కొనఊపిరితో ఉన్న అతన్ని చికిత్స కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ సంఘటనపై ప్రాథమికంగా కేసు నమోదు చేసి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి దర్యాప్తు చేపట్టినట్లు వాడపల్లి పోలీసులు తెలిపారు.

# కలుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్మానం

## శర్బనాపురం సర్పంచ్ నర్సయ్యకు సన్మానం




**ఆలేరు జనవరి 13 (ప్రజా జ్యోతి)**

కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జయ రాములు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన మొగుల గాని నరసయ్యను కలుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జయ రాములు శుభాకాంక్షలు తెలియజేసే మంగళవారం శాలువతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ జిల్లా నాయకులు సత్తరాజయ్య, మండల అధ్యక్షుడు కోరుకోప్పల కిష్టయ్య, వార్డు సభ్యులు గడ్డమీది వెంకటేష్, గౌడ సంఘం అధ్యక్షులు సత్తయ్య, గౌడ సంఘం నాయకులు మల్లం బాబు, మొగలగాని ఆంజనేయులు, సుదగాని నరేందర్, గ్యాధపక మధు, బాలయ్య, యాదగిరి ,రామచంద్రు, పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను గుర్తించటమే సీఎం కప్ లక్ష్యం : దున్న శ్రీనివాస్.

**నడిగూడెం ,జనవరి 13, ప్రజా జ్యోతి:**

గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్ అధ్యక్షతన సీఎం కప్ 2025 రెండో ఎడిషన్ లో భాగంగా క్రీడలను విజయవంతం చేయాలని నిర్వహించిన టార్చ్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడా రంగాలకు అధిక నిధులు కేటాయిస్తూ మండల,డివిజన్,జిల్లా, రాష్ట్రస్థాయిలలో క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ఐ జి అజయ్ కుమార్, ఎంపీఓ విజయ్ కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలరావు, నడిగూడెం పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు



దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజు, నాగవరపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్, పల్లపు శ్రీనివాస్ పాతకోట్ల రాము, షేక్ మౌలాన, శ్రీరాముల శ్రీను, కత్తి విజయ్,ఎలుగూరి సతీష్, వివిధ గ్రామాల జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, జనవరి 13(ప్రజా జ్యోతి ) రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు.ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని,నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# ఉపేందర్ కి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేత



ఆలేరు జనవరి 13 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలి పరిధిలోని పదో వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రేగు ఉపేందర్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో రెస్ట్ తీసుకుంటున్న వారిని 12వ వార్డు మున్సిపల్ కాంటెస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ మంగళవారం పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన సురేష్ రెడ్డి

ఆలేరు జనవరి 13 (ప్రజా జ్యోతి )

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు చిలుకు సురేష్ రెడ్డి మంగళవారం భోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు మహేష, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు



# అరైవ్ -- ఎలైవ్ రోడ్డు భద్రత ఉద్యమం

## కొక్కిరేణిలో ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

మునగాల జనవరి 13 (ప్రజా జ్యోతి):--





సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ (ఐపీఎస్) ఆదేశాల మేరకు మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా 'అరైవ్ -- ఎలైవ్ (సురక్షిత గమ్యం -- సజీవ ప్రయాణం) రోడ్డు భద్రత మహా ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందం సహకారంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, 'అరైవ్ -- ఎలైవ్ అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, ఇది ఒక నిరంతర సామాజిక ఉద్యమమని తెలిపారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి మండలంలో పోలీసులు--పౌరుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని వెల్లడించారు.
డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూరుపాళ్లుగా అరికట్టవచ్చని తెలిపారు. వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతకమవుతోందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో కఠిన జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్ మృత్యువుకు ఆహ్వానం పలకడమేనని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడిపేవారిపై రాజీలేని చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలిచే పౌరులను 'రహవీర్లుగా అభివర్ణించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు, యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొక్కిరేణి గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను, తిమ్మారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ కోల్లపూడి కనకయ్య, గణపారం గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య,మాజీ ఎంపీపీ ముల్కలపల్లి రాములు, ఉపసర్పంచ్ నందిగామ సుశీల, నందిగామ సైదులు, జాన్సీ లక్ష్మి, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుళ్లు కొండల్, శివ, పోలీస్ కళా బృందం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# టంగుటూరులో ముగ్గుల పోటీలు

ఆలేరు జనవరి 13( ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ఆధ్వర్యం లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు ముగ్గుల తో మహిళలు కోలాట ఆట పాటల తో గంగిరెద్దు ల ఆటలతో అంగరంగ వైభవం గా జరుపుకున్నారు .గ్రామ సర్పంచ్ అనిల్ మాట్లాడుతూ ప్రతి పండుగ ను ప్రశాంత వాతావరణం లో సంతోషం గా జరుపు కోవాలని కోరారు ప్రజ పండగలు సంతోషం గా జరుపు కోవడానికి తనవంతు కృషి ఉంటుందన్నారు పండగ లు ఆహ్లాదకర జరుపుకునే ల అన్ని ఏర్పాట్లు చేస్తానని అన్నారు. పల్లెల్లో పండగ వాతావరణము ను చూసి పట్టణంలో నివసిస్తున్న గ్రామ ప్రజలు పడగ సమయాల్లో పల్లెలకు తరలి రావాలని కోరుకుంటున్నారు. అదే విధం గా మహిళా లు అన్ని రంగాలలో ముందుకు ముందంజలో ఉండాలని అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలని కోరుకుంటున్ననీ దానికోసం మహిళలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలిపారు అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న 130,మంది మహిళలు అమ్మాయిలకు అందరికీ ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలేరు సి ఐ యాలాద్రి మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు , జూకంటి బాబు , గంగుల శ్రీనివాస్, ,ఉప సర్పంచ్ అక్షయ, దాసి శంకర్, బండి శ్రీను, నీలా రామన్న ,సముద్రాల కుమార్, వార్డు మెంబర్లు, భీమ్ రెడ్డి అనూష ,పూల నాగయ్య, ,డాన్సర్ వేణు, మరియు గ్రామ ప్రజలు పెద్ద లు తదితరులు పాల్గొన్నారు

## కొండమల్లపల్లిలో దొంగల బీభత్సం

ఇంటి తాళం పగులగొట్టి రూ.67 వేలు ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

కొండ మల్లేపల్లి, జనవరి 13,(ప్రజాజ్యోతి):
కొండమల్లపల్లి గ్రామంలో దొంగలు హల్‌చల్ చేశారు. గ్రామానికి చెందిన కానమోని నాగరాజు తండ్రి వెంకటయ్య ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన కలకలం రేపింది.తేదీ 12-01-2026 సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో వెంకటయ్య తన ఇంటికి తాళం వేసి అమ్మమ్మ ఊరైన పెండ్లిపాకల గ్రామానికి వెళ్లారు. అక్కడ రాత్రి గడిపి మరుసటి రోజు ఉదయం 7 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చారు.ఇంటికి వచ్చి చూడగా వెనుక భాగంలోని తలుపును గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న బీరువాను తెరిచి అందులో ఉంచిన రూ.67,000 నగదును దొంగిలించి పరారయ్యారు.ఈ ఘటనపై బాధితుడు నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు.

# సంక్రాంతి పండుగ వేళ.. పోలీసుల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రై వ్

సంస్థాన్ నారాయణపురం,

జనవరి 13, (ప్రజాజ్యోతి) : సంక్రాంతి పండగ వేల సంస్థాన్ నారాయణపురం మండల పోలీసులు వాహనదారులను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. వాహనదారులు తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు. మంగళవారం ఏఎస్ఐ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రాచీన శివాలయం వద్ద వాహనదారులను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనదారులు తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రమాదం జరిగితే రక్షించడానికి హెల్మెట్లు ధరించాలని, వాహనాలకు పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్ పేపర్లు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్: పెట్రోల్ బంకులపై జిల్లా అధికారుల తనిఖీలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 13 (ప్రజాజ్యోతి):**

ఈ నెల 3న ప్రజాజ్యోతి పత్రికలో "పెట్రోల్ బంకుల్లో అలంకారంగా మారిన గాలిపంపులు.. వాహనదారులకు తప్పని తిప్పలు" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందనగా అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పౌర సరఫరాల అధికారిణి రోజా ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని



ప్రజాజ్యోతి

04 Jan 2026 - Page 11

## పెట్రోల్ బంకుల్లో అలంకారంగా మారిన గాలిపంపులు వాహనదారులకు తప్పని తిప్పలు

భూదాన్ పోచంపల్లి, జనవరి 03 (ప్రజాజ్యోతి)

మండలంలోని పెట్రోల్ బంకుల్లో గాలిపంపులు కేవలం అలంకార ప్రయోజనానికే పరిమితమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని ఏ ఒక్క పెట్రోల్ బంకులో కూడా గాలిపంపులు సక్రమంగా పనిచేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు కల్పించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా బంకుల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో టైర్లలో గాలి నింపించుకోవడానికి వాహనదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉన్నప్పటికీ, చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి పెట్రోల్ బంకులను తనిఖీ చేసి, నిబంధనలు పాటించని బంకులపై తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.






హిందూస్తాన్ పెట్రోలియం బంక్‌తో పాటు మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని భారత్ పెట్రోల్ బంకును తనిఖీ చేశారు. అలాగే రేషన్ దుకాణాలనూ పరిశీలించారు. ఈ సందర్భంగా పెట్రోల్ నాణ్యత, కొలతలు, అలాగే గాలిపంపులు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్న అంశాలను అధికారులు పరిశీలించారు. వినియోగదారులను మోసం చేసేలా నాణ్యతలో గానీ, కొలతల్లో గానీ అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని బంకు యజమానులను హెచ్చరించారు. అలాగే పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు అందించాల్సిన కనీస వసతులు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. ఈ తనిఖీల్లో అధికారులు బలమణి తదితరులు పాల్గొన్నారు.



# భూభారతిలో లోపాలే ఆసరాగా... డాక్యుమెంటు రైటర్ల చేతివాటం

**"గుడ్డిగా" భూరిజిస్ట్రేషన్లు చేస్తున్న తహసిల్దార్లు**

**స్లాట్ బుకింగ్ అయ్యిందా రిజిస్ట్రేషన్ అయినట్లే..!**

**సంస్థాన్ నారాయణపురం మండలంలో 8.42 లక్షలు కా చేసిన వైనం**

**ఒక డాక్యుమెంటులో 57,396 రూపాయలకు 396 రూపాయలే చెల్లించారు**

**5 ఐదుగురు డాక్యుమెంట్ రైటర్ లపై కేసు నమోదు: ఎస్సై జగన్**

సంస్థాన్ నారాయణపురం,

జనవరి 13, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ ల కోసం ప్రవేశపెట్టిన భూభారతి లో లోపాలే డాక్యుమెంట్ రైటర్ లకు ఆదాయ వనరుగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన డాక్యుమెంట్ రైటర్ల భూ చలానాల కుంభకోణం లో రిజిస్ట్రేషన్లు చేస్తున్న మండల రెవెన్యూ తహసిల్దార్లు గుడ్డిగా ప్రవర్తిస్తున్నట్లుగా స్పష్టమవుతున్నది. స్లాట్ బుకింగ్ చేసి రిజిస్ట్రేషన్ కోసం వస్తే చాలు అన్నట్లుగా తహసిల్దార్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నది. తమకేమీ తెలియదన్నట్లుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ విధానం వల్లనే తాము రిజిస్ట్రేషన్లు చేస్తున్నాము తప్ప చలానా రూపంలో కట్టిన డబ్బులు ఖజానాకు చేరుతున్నాయా లేదా అన్నది తమకు సంబంధం లేని అంశం అని వివరిస్తుండడం పట్ల తాసిల్దార్ ల నిర్లక్ష్యం కొట్ట వచ్చినట్లుగా కనిపిస్తున్నది. రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ప్రతి పేపర్ ను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన తాసిల్దార్లు తమకేది పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం పట్ల రైతులు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వం ప్రవేశపెట్టిన లోప భూయిష్టమైన ధరణి పోర్టల్ నే పేరు మార్చి భూభారతి పేరుతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ప్రైవేట్ సంస్థ "టెర్రాసిసు ద్వారా ధరణి పోర్టల్ ను వాడిందని దానివల్ల ప్రభుత్వ భూముల వివరాలు ప్రైవేట్ వారికి చేరుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా వాడుకున్నది. గత ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ ను ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీ (నిక్) తీసుకువచ్చింది. కానీ అందులోనూ పలు లోపాలు ఉండడం వల్లనే డాక్యుమెంట్ రైటర్లు కుంభకోణాలకు పాల్పడ్డారు. భూభారతిలోని లోపాలే అవకతవకలు జరగడానికి ఆస్కారం దొరికినట్లుగా ప్రస్తుతం బయటపడిన చలానాల కుంభకోణం స్పష్టం చేస్తున్నది. భూభారతి రిజిస్ట్రేషన్ల పోర్టల్ కు స్టేట్ బ్యాంకు ద్వారా ప్రభుత్వ ఖజానాకు చేరుతున్న చలానా డబ్బులకు సంబంధం లేకుండా పోవడం వలనే ఈ కుంభకోణాలకు డాక్యుమెంట్ రైటర్లు పాల్పడినట్లుగా తెలుస్తుంది. చలానా రూపంలో ఎన్ని డబ్బులు కట్టారు అనేది




తాసిల్దార్లు చూడకుండానే స్లాట్ బుకింగ్ అయితే చాలు భూమి రిజిస్ట్రేషన్ లను చేస్తుండడం పట్ల మండల తహసీల్దార్ లపై భూమి కొనుగోలుదారులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. భూ రిజిస్ట్రేషన్ల దస్త్రాలను చలానాలను ఏమాత్రం పట్టించుకోని తాసిల్దార్లు భూ రిజిస్ట్రేషన్ చేయడానికి మాత్రం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రైతులు పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించినా ప్రభుత్వ ఖజానాకు చేరకపోవడం, వాటిని చూడాల్సిన తాసిల్దార్లు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో జరిగిన ఒక రిజిస్ట్రేషన్ పేపర్లో 57,396 రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం 396 మాత్రమే చలానా రూపంలో చెల్లించారు. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ అయింది. బాకీ రూపాయల దగ్గర "0" చూపించడంతో దాని కింద ఉన్న చాలానా డబ్బులను తాసిల్దార్లు పట్టించుకో లేదు. దీనితో ఈ భూమి రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఇందులో 57 వేల రూపాయలను ప్రభుత్వ ఆదాయానికి డాక్యుమెంట్ రైటర్ గండి కొట్టినట్లుగా స్పష్టంగా తెలుస్తుంది.

## సంస్థాన్ నారాయణపురం మండలంలో 29 డాక్యుమెంట్లలో 8.42 లక్షలు కాజేత

భూ రిజిస్ట్రేషన్ ల చలానాల కుంభకోణంలో సంస్థాన్ నారాయణపురం మండలంలో 36 డాక్యుమెంట్లును గుర్తించిన అధికారులు అందులో 29 డాక్యుమెంట్లు మాత్రమే ఖజానాకు తక్కువ డబ్బులు చెల్లించినట్లుగా అధికారుల విచారణలో



వెల్లడయింది. 29 డాక్యుమెంట్లకు గాను ప్రభుత్వానికి 8,66,110 రూపాయలు చలానాల రూపంలో చెల్లించాల్సి ఉండగా కేవలం 23,723 రూపాయలను మాత్రమే చెల్లించి రిజిస్ట్రేషన్ల తంతును కొనసాగించారు. ఈ 29 డాక్యుమెంట్ల తో ప్రభుత్వ ఖజానాకు 8,42,387 రూపాయలు తక్కువగా చెల్లించారు. అయినా భూ రిజిస్ట్రేషన్లను మాత్రం తాసిల్దార్ కార్యాలయంలో పూర్తి చేయడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వివరణ

సంస్థాన్ నారాయణపురం మండలంలో 2024 అక్టోబర్ నెల నుంచి 2025 నవంబర్ వరకు మొత్తం 29 డాక్యుమెంట్లకు 8.42 లక్షల రూపాయలు తక్కువగా చెల్లించారని సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి విలేకరులకు తెలిపారు. 2024 లో 12 రిజిస్ట్రేషన్లు, 2025 లో 17 రిజిస్ట్రేషన్లు పూర్తయినట్లు తెలిపారు. తాను వచ్చిన నుంచి 17 రిజిస్ట్రేషన్లలో చలానా రూపంలో తక్కువగా చెల్లించారని వివరించారు. జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు తమకు స్లాట్ బుకింగ్ అయితే చాలు, పేపర్ పై బాకీ లేనట్టుగా " 0 " చూపించడం వల్ల తహసిల్దార్లంతా రిజిస్ట్రేషన్ లను పూర్తి చేస్తున్నట్లుగా వివరించారు. చాలా నా రూపంలో తక్కువ చెల్లించిన విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు. భూ రిజిస్ట్రేషన్ల స్టాంపుల శాఖ విచారణలో ఈ విషయాలు బయటికి వచ్చాయని తాసిల్దార్ విభజించారు. మండలంలో నలుగురు, చౌటుప్పల్ నుంచి ఒకరు ఇక్కడి రిజిస్ట్రేషన్ల చలానా తక్కువ చెల్లింపు చేశారని వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

## ఐదుగురిపై కేసు నమోదు

సంస్థాన్ నారాయణపురం పోలీస్ ఎస్ఐ ఎస్సై జగన్ మాట్లాడుతూ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి నుంచి ఫిర్యాదు రావడంతో ఐదుగురు వ్యక్తులపై ప్రభుత్వాన్ని మోసం చేసినట్లుగా కేసు నమోదు చేసినట్లు వివరించారు.

# గౌతమ్ కుటుంబానికి అండగా ఉంటా.!

- పక్షవాతం బాధితుడికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



హాలియా,జనవరి13(ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి మానవత్వానికి మరోసారి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డుకి చెందిన కానమోని గౌతమ్ పక్షవాతం వచ్చి బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే జైవీర్ ఇంటికి వచ్చి పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు.కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, చంద్రుడు నాయక్,కానమోని రాజు, తోడెందుల రాజశేఖర్ యాదవ్, దండా రామ్ రెడ్డి,లింగాల మహేష్, సాయి,సైదా కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బస్టాండ్ ముందు కారు బీభత్సం

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి ఆగిన వాహనం

కొండ మల్లేపల్లి,జనవరి 13,(ప్రజాజ్యోతి):

కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వచ్చిన కారు అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి ఎలాంటి పెద్ద గాయాలు కాకుండా స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అయితే ప్రమాద సమయంలో బస్టాండ్ వద్ద మొక్కజొన్న అమ్ముకుంటున్న వ్యక్తికి కారు ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతూ ఉన్నాడు. అతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అతివేగమే



ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. ప్రమాదంతో కొంతసేపు బస్టాండ్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.పోలీసులు వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు.

# సీఎం కప్ క్రీడా వారోత్సవాలను విజయవంతం చేయాలి



చింతలపాలెం జనవరి 13 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్--2026 క్రీడా ఉత్సవాలలో భాగంగా చింతలపాలెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సోమపంగు సూరయ్య, ఎంపీడీవో రామచంద్రరావు, చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, ఎంపీవో భూపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సోమపంగు సూరయ్య మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. సీఎం కప్ ద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభను వెలికితీసే మంచి అవకాశం యువతకు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెంలో కొనసాగుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్.



నడిగూడెం ,జనవరి 13, ప్రజా జ్యోతి:

ఈ నెల 12 నుండి 17వ తేదీ వరకు గ్రామాల్లో చేపడుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా రెండో రోజు కార్యక్రమంలో భాగంగా నడిగూడెం గ్రామంలో చెత్త కుప్పలు ఎత్తి, వీధులను శుభ్రపరిచి, వీధుల వెంట పెరిగిన కంప చెట్లను తొలగించినట్లు నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, వార్డు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజ్,నాగవరపు సరస్వతి రాము,గుండు మహీందర్ ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్,పల్లపు శ్రీనివాస్,కత్తి విజయ్,ఎలుగూరి సతీష్, సాజిద్ జానీ, పల్లపు గోపాల్, గ్రామస్తులు తంగెళ్ల లింగయ్య రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లో చేప పిల్లలు వేసిన ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

### కృతజ్ఞతలు తెలిపిన సర్పంచులు సుర్వి సౌజన్య రాజు గౌడ్, చిలక రాజు చందన రాజు

సంస్థాన్ నారాయణపురం, జనవరి 13, (ప్రజాజ్యోతి) : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలని ధ్యేయంతోనే తాను పనిచేస్తున్నట్లు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు, అల్లం దేవి చెరువు గ్రామ పంచాయతీల పరిధిలోని చెరువులలో మంగళవారం ఈ ఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ భాస్కర్ గ్రామ సర్పంచులు అడిగినదే తడవుగా చేప పిల్లలను తెప్పించి చెరువులలో వదిలారు. గత ఐదేళ్ల తర్వాత భారీ వర్షాల వల్ల ఈ ప్రాంతంలోని చెరువులన్నీ జలకలను సంతరించుకున్నాయి. దీనితో చాపలు పెంచుకోవాలని ఉపాధిని కల్పించాలనే ఉద్దేశంతో సర్వేలు అల్లం దేవి చెరువు గ్రామాల సర్పంచులు ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ను చెరువులలో వేయడానికి చేప పిల్లలు కావాలని కోరారు. స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ వెంటనే చేప పిల్లలను తెప్పించి మంగళవారం చెరువులలో వదిలారు. మత్స్యకార సంఘాలు లేని చోట ప్రజలకు ఉపాధి కోసం చేప పిల్లలు ఇప్పిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా



సర్పంచులు సుర్వి సౌజన్య రాజు గౌడ్, చిలక రాజు చందన రాజులు మాట్లాడుతూ చాప పిల్లలు తెప్పించి చెరువుల్లో వదిలినందుకు ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచులు ముచ్చర్ల కవితా స్వామి యాదవ్, కట్కూరి భాస్కర్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కలసిన జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు సముద్రాల రాంబాబు

నూతన కార్యవర్గాన్ని సన్మానించి అభినందించిన ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా పు రగిరి క్షత్రియ పెరిక సంఘం జిల్లా కార్యవర్గ నూతన అధ్యక్షుడు సముద్రాల రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్దన్,జిల్లా యువజన అధ్యక్షుడు బుడిగం కిరణ్ కుమార్ లు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.జిల్లా పురగిరి క్షత్రియ తరిక సంఘం నూతన అధ్యక్షుడు సముద్రాల రాంబాబు తన కార్యవర్గం తో అందరిని కలుపుకొని పోతూ సంఘ పటిష్టతకు పాటుపడాలని సూచించారు.పురిగిరి క్షత్రియ పెరిక కులానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ సంఘం అధ్యక్షులు పత్తిపాక వేణుధర్, సహ అధ్యక్షులు యర్రం శెట్టి రామలింగయ్య, సంయుక్త కార్యదర్శి నట్టే కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శి దేవరగట్ల సతీష్, మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు, కుల ప్రముఖులు శ్రీరామ్ వెంకట్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దాచేపల్లి భరత్, పిన్నెని శోభన్ బాబు,పిన్నేని సందీప్, బిట్టు వీరయ్య,యర్రంశెట్టి వెంకటేశ్వర్లు,కొనకంచి శ్రీను, తొగరు రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు పతంగులు,పేదలకు దుప్పట్లు పంపిణీ



**కోదాడ టౌన్, జనవరి 13 (ప్రజా జ్యోతి):**

?సంక్రాంతి పండుగ వేళ మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచింది. మంగళవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో పైడిమర్రి శ్రీదేవి-మధు సౌజన్యంతో చిన్నారులకు గాలిపటాలను, చలితో ఇబ్బంది పడుతున్న పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు పబ్బా గీతా దేవి మాట్లాడుతూ పండుగ ఆనందం అందరికీ చెందాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఓరుగంటి రమాదేవి, వెంకటేశ్వర్లు,కోశాధికారి యాద రాణి, శ్రీనివాసరావు,బొగ్గరపు రేఖ, రామ్మూర్తి, చారు గండ్ల ప్రవీణ రాజశేఖర్,జాయింట్ సెక్రటరీ కొండూరు మాధవి శ్రీనివాసరావు, వంకాయల స్వాతి ప్రసాద్, వంగవీటి సత్య రంగారావు, ఇమ్మడి సంధ్యరాణి సతీష్, గారినే కిరణ్మయి శ్రీనివాసరావు, కందిబండ విజయ నాగేశ్వరరావు, బండారు ఝాన్సీ శ్రీనివాసరావు, సలహాదారులు సేకు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రిని సరఫరా చేసేందుకు టెండర్ల ఆహ్వానం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో నిర్వహించనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అవసరమైన ఎన్నికల సామాగ్రిని సరఫరా చేసేందుకు అర్హులైన అభ్యర్థులు,సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు,సంస్థలు ఈ నెల 17న ఉదయం 11గంటలకు సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో హాజరుకావాలని కోరారు.మరిన్ని వివరాలకు 9885627131 ఫోన్ నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**మాజీమంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాజ్యోతి):మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండి సుఖశాంతులతో జీవించాలని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ ఎ ం డ గ ల న ు జరుపుకోవాలన్నారు.ప్రధానంగా ఈ పండగ సందర్భంగా భోగి మంటలు,పతంగులు ఎగురవేసే ప్రతి ఒకరు జాగ్రత్తలు,నిబంధనలు పాటించాలని సూచించారు.



# 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది

**సీపీఐ బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ**




నాంపల్లి,జనవరి,13(ప్రజా జ్యోతి): పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దేనని సీపీఐ మండల కార్యదర్శి సుధనబోయిన రమేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నందు మంగళవారం కార్యదర్శి సీపీఐ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై సీపీఐ వందేళ్లు శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు, ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది. భూమి కోసం, భుక్తి కోసం, వ్యక్తి చాకిరి విముక్తికై నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి,10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్ట్ పార్టీది. మండలంలో అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీ గ్రామ శాఖలు జరిపి జనవరి 18 తారీఖున ఖమ్మం లో జరిగే సీపీఐ భారీ బహిరంగ సభకు మండలం నుండి వందలాదిమంది పార్టీ శ్రేణులు, పార్టీ సానుభూతి పరులు, మహిళలు రైతులు కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొని బారి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు వినతిపత్రం




గుండాల, జనవరి 13 (ప్రజా జ్యోతి):

గుండాల మండల కేంద్రంలో గత పది సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణం (డీలర్ షాప్)కు వెంటనే కొత్త డీలర్‌ను నియమించాలని కోరుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ హరికృష్ణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ పరిపాలనలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. గుండాల మండల కేంద్రంలో గతంలో పనిచేసిన డీలర్ ఆరోగ్య కారణాలతో సెలవుపై వెళ్లినప్పటికీ, నేటికీ కొత్త డీలర్‌ను నియమించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒకే చౌక ధరల దుకాణంపై ఆధారపడాల్సి రావడంతో బియ్యం పొందడంలో వినియోగదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా మండలంలోని గంగాపురం, రామారం వంటి గ్రామాలలో డీలర్ షాపులు ఖాళీగా ఉండగా, కొత్తగా ఏర్పడిన పాచిల్ల, గురుజిబావి గ్రామపంచాయతీలలో ఇప్పటికీ డీలర్లను నియమించలేదని తెలిపారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు సమీప గ్రామాలకు వెళ్లి చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న డీలర్ స్థానాల్లో వెంటనే కొత్త డీలర్లను నియమించి, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తాసిల్దార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మాజీ ఉపాధ్యక్షులు జక్కుల రామచంద్ర యాదవ్ మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల మల్లేష్ మండల్ జనరల్ సెక్రెటరీ కప్పరి నాగిరెడ్డి మండల కోశాధికారి పరమేశ్వరి బీజేవైఎం మండల అధ్యక్షులు సింగారం సోమరాజు సాయి మొదలగువారు పాల్గొనడం జరిగింది

# యంగ్ ఇండియా స్కూల్ స్థలని పరిశీలించిన జిల్లా కలెక్టర్

కొండమల్లేపల్లి,జనవరి 13,(ప్రజాజ్యోతి):

కొండమల్లేపల్లి మండలం కొల్మంతల్ పహాడ్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 202లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల ఏర్పాటు చేయడానికి ఈ ప్రాంతం అనుకూలమా? మౌలిక వసతులు కల్పించేందుకు పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకే ఈ సందర్శన నిర్వహించినట్లు తెలిపారు.స్థల విస్తీర్ణం, రహదారి సౌకర్యం, తాగునీటి వసతి, విద్యుత్, పరిసరాల భద్రత వంటి అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అనుకూలమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందించేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలన భవిష్యత్ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు దేవరకొండ ఆర్డీవో రమణ రెడ్డి, మల్లేపల్లి తహసిల్దార్, సర్వేయర్, గిర్దావర్ స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం కప్ పోటీలు ప్రారంభం

నూతనకల్.. జనవరి 13 ప్రజాజ్యోతి :

మండల కేంద్రంలో మంగళవారం సీఎం కప్ 2026 ర్యాలీని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల అభివృద్ధి అధికారి సునీతలతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి క్రీడా జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడం కొరకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిందని



పేర్కొన్నారు. సీఎం కప్ లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆన్లైన్ వెబ్ సైట్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్లో వెబ్సైట్ ను ఓపెన్ చేసి చూసినట్లయితే క్రీడా సంబంధిత వివరాలు,ఎక్కడ క్రీడలు నిర్వహించబడతాయి అనే పూర్తి సమాచారం తెలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్,గుగులోతు కృష్ణా నాయక్,పాండవుల లింగయ్య, జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్, జటంగి సరిత కృష్ణ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,ఏపిఎం వెంకట్ రెడ్డి,ఆర్ ఐ,పంచాయితీ కార్యదర్శులు, క్రీడాకారులు క్రాంతి,సుమన్ రెడ్డి, సురేందర్ గౌడ్,అనిల్,శరత్ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లందేవి చెరువులో వీధులను పరిశుభ్రం చేస్తున్న సర్పంచ్ సౌజన్య రాజు గౌడ్

సంస్థాన్ నారాయణపురం, జనవరి 13, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం



అల్లందేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలోని నాగం వారి గూడెం, గొల్లగూడెం గ్రామాలలో సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ వీధుల పరిశుభ్రత శానిటేషన్ లైటింగ్ పనులను ముమ్మరంగా చేయిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా అధికారుల పాలన సాగడంతో వీధులన్నీ అపరిశుభ్రంగా మారాయి. దీంతో గ్రామ సర్పంచ్ వీధులలోని కంప చెట్లను, గడ్డి చెత్తాచెదారాలను తొలగించి, పొరుగు కాలువలను శుభ్రం చేయించారు. వీధులలో స్తంభాలకు లైట్లను వేయించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి, సర్పంచు ముక్కర్ల కవిత స్వామి యాదవ్, వార్డు సభ్యులు సురవి కృష్ణవేణి నరేష్, సుర్వి వినోద్ కుమార్, గుండు లింగస్వామి, అంతటి శివశంకర్, సుర్వి సురేష్, సురవి లింగస్వామి, గుండు లింగస్వామి, కారోబార్ అంతటి నాగరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూసేకరణ,పునరావాస సమస్యలను వెంటనే పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

దేవరకొండ, డిండి, జనవరి 13(ప్రజా జ్యోతి) డిండి ఎత్తిపోతల పథకం కింద భూసేకరణ,పునరావాస సమస్యలను అధిగమించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) మండలం డిండి సమీపంలోని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు డిండి రిజర్వాయర్ ను



సందర్శించారు.అనంతరం డిండిలోని ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో ఇంజనీరింగ్ అధికారులతో నిర్మాణంలో ఉన్న డిండి ఎత్తిపోతల పథకం పై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ అధికారుల ద్వారా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను అడగ్గా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, ఎలమందయ్య, యాదన్ కుమార్ లు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ మూడు లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం పనులను 6190 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ తదితర పనులకు ఇప్పటివరకు 4450 కోట్ల రూపాయల చెల్లింపులు సైతం పూర్తయినట్లు తెలిపారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాజ్యోతి):గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడకారుల యొక్క ప్రతిభను వెలికితీసి పల్లె నుండి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం సూర్యాపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా యువజన సర్వీస్ లు,క్రీడ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ ర్యాలీకి జిల్లా ఎస్పీ నరసింహాతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్



లాల్ పవార్ హాజరై క్రీడ టార్చ్ వెలిగించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా సద్దల చెరువు వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులకు అవకాశాలు కల్పించడమేనని తెలిపారు. సీఎం కప్ పోటీలు 44 క్రీడలలో సబ్ జూనియర్,జూనియర్, సీనియర్ కేటగిరిలలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో జనవరి 17 నుండి 22 వరకు, మండల స్థాయిలో జనవరి 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుండి 14 వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26 వరకు నిర్వహించబడతాయని



తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలపై జిల్లా యువజన సర్వీసులు,క్రీడ లు,విద్యాశాఖ,మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో యువతకు అవగాహన కల్పించి అత్యధికంగా పాల్గొని క్రీడాకారులు వారి యొక్క ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు.అర్హత కలిగిన యువత సిఎం కప్ --2025 పోటీల్లో పాల్గొనేందుకు సంబంధిత పోర్టల్ లేదా గూగుల్ లో సిఎం కప్ అని నమోదు చేయటం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకొని అవార్డులు పొందాలని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువతలోని క్రీడా ప్రతిభను రాష్ట్ర, జాతీయ, ఇంటర్నేషనల్ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు.ఆటలు ఆడటం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢత్వం పొందవచ్చని అన్నారు.సీఎం కప్ క్రీడా పోటీలలో యువత పాల్గొని బహుమతులు పొంది సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటరెడ్డి,డిఎస్పి ప్రసన్నకుమార్, డిఎల్పిఓ నారాయణరెడ్డి, తహసిల్దార్ కృష్ణయ్య,ఎంపీడీవో బాలకృష్ణ, ఎంఈఓ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వరం.. ప్రజా జ్యోతి

## - ప్రజా--ప్రభుత్వాల మధ్య వారధిగా పాత్ర పోషిస్తోంది: ఏసీపీ

చౌటుప్పల్, జనవరి 13 (ప్రజా జ్యోతి):

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా జ్యోతి దినపత్రిక పని చేయాలని చౌటుప్పల్ ఏసీపీ పాటోళ్ళ మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా జ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజా జ్యోతి పత్రిక అనతి కాలంలోనే అన్ని వర్గాల్లో విశ్వసనీయతతో కూడిన మంచి గుర్తింపును సంపాదించుకుందన్నారు. ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజల ముందుంచుతూ కొత్త ధోరణులకు నాంది పలుకుతోందని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత నాణ్యమైన కథనాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా, దోనూరి వెంకటరామ్ రెడ్డి, ప్రజా జ్యోతి దినపత్రిక విలేకరి బొమ్మ మల్లేష్, వరికుప్పల తోనేశ్వర్, బొమ్మ రాములు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి

హాలియా,జనవరి13(ప్రజా జ్యోతి)

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని హాలియా యూనియన్ బ్యాంక్ మేనేజర్ దయామని అన్నారు.మంగళవారం



మండలంలోని యాచారం గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సర్పంచ్ కుందూరు స్వాతి రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపాదించిన వాటికి విలువ గుర్తింపును తీసుకువస్తుందన్నారు.భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన,సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన క్రైమ్స్,కేవైసీ,నామిని స్కీమ్ లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐకెపి సిసి సైదులు, కార్యదర్శి సునీత,సోమమ్మ, విజయలక్ష్మి,ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు కాశయ్య,పుల్లయ్య, సత్యనారాయణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.